# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 256 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 22 డిసెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్


# పుష్ప-2 ఘటన ఎంతో కలిచివేసింది



కనీసం మానవత్వం చూపని సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు

సమాజం ఎటువైపు పోతుంది..

హీరోలంటే.. తెరపైన కాదు.. నిజజీవితంలో చూపాలి

హీరోలను అరెస్టు చేయకుండా ఏమైనా చట్టాలు ఉన్నాయా..?

ఉంటే చెప్పండి.. అలా నడుచుకుంటాం :

తల్లి చనిపోయి.. కుమారుడు ఆస్పత్రిలో ఉంటే కనీసం ఒక్కరూ చూడలేదు

అసెంబ్లీలో భావోద్వేగానికి గురైన సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత ఉదయం):** కొన్నికొన్ని సంఘటనలు చూస్తే మనసు చలించిపోతుందని, అసలు సమాజం ఎటువైపు పోతుందని బాధేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి శనివారం జరిగిన అసెంబ్లీలో సమావేశంలో తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. అసెంబ్లీ సమావేశంలో భాగంగా పుష్పా-2 సినిమా బెన్‌ఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో జరిగిన ప్రస్తావన సందర్భంగా సీఎం మాట్లాడారు. పుష్పా-2కు సంబంధించి టిక్కెట ధరలు విషయంలో, బెన్‌ఫిట్ షోకు సంబంధించి ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని సీఎం గుర్తు చేశారు. కానీ బెన్‌ఫిట్ షోకు వస్తే జనం కిక్కిరిసి ఉంటారని, కనీసం జ్ఞానం లేకుండా లేకుండా, పోలీసులకు సరైన సమాచారం ఇవ్వకుండా థియేటర్‌కు రావడంతో ఒక మహిళ చనిపోవడంతోపాటు ఆమె కుమారుడు అపస్మార స్థితిలో ఉన్నాడని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా కనీసం చలనం కూడా లేకుండా అక్కడ ఉండి సినిమా చూస్తా అనడం దేనికి సంకేతమని

..మిగతా 2లో

## నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం

తనపై ఆరోపణలన్నీ సత్యదూరం

థియేటర్ నాకు గుడి లాంటిది

అక్కడ ప్రమాదం జరగడం బాధగా ఉంది

ఆరోజు జరిగిన ఘటన తెల్లారి తెలిసింది

బాధిత కుటుంబానికి అండగా ఉన్నాం

మీడియా సమావేశంలో అల్లు అర్జున్ వివరణ

2

# తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ మోకాలడ్డు

కొడంగల్‌ను అభివృద్ధి చేయడం తప్పా

విద్య, వైద్య సౌకర్యాలు వారికి వద్దా

బీఆర్ఎస్ తీరుపై నిప్పులు చెరిగిన సీఎం రేవంత్



**హైదరాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత ఉదయం):** అభివృద్ధిని అడ్డుకుంటూ..గతంలో తాము చేసిందే అభివృద్ధి అని చెబుతూ..అదే ఆదర్శంగా తీసుకోవాలని చెబుతున్న బిఆర్ఎస్ తీరుపై తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కొడంగల్ అభివృద్ధకి మోకాలడ్డుతున్న బిఆర్ఎస్ నేతల తీరును దుయ్యబట్టారు. నల్లమల్ల అడవుల్లో జంతువలను తొక్కుకుంటూ వచ్చిన తాను వారిలాగా రాజకీయంగా ఎదగలేదన్నారు. లగచర్ల ఘటనపై అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ.. 'కొడంగల్ ప్రజలకు నా జీవితాంతం ఏం చేసినా తక్కువే. స్వాతంత్య్రం వచ్చాక కొడంగల్ నుంచి ఒక్కరూ మంత్రి కాలేదు. నాకు సీఎంగా అవకాశం వచ్చింది. కొడంగల్ నియోజకవర్గంలో చదువుకున్న వాళ్లకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని నేను అనుకోవడం తప్పా. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌కు కూతవేటు దూరంలో ఉన్న ముచ్చర్లలో ఫార్మా సిటీ పెట్టడం తప్పు కానప్పుడ, సాగు, త్రాగు నీరు లేని చోట భూములు తీసుకుంటే తప్పా అంటూ ప్రశ్నించారు. నాలుగు గ్రామాల్లో భూసేకరణ చేసి కంపెనీలు తేవాలని అనుకున్నా. కోట్ల రూపాయలు పంపించి, మందు

..మిగతా 2లో

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

అర్హులైన భూమి ఉన్న వారికే రైతుభరోసా

సంక్రాంతి తరవాత రైతుభరోసా అమలు చేస్తాం

గతంలోలాగా రాళ్లు రప్పలకు, రోడ్లకు ఇవ్వలేం

బీఆర్ఎస్ హయాంలో 22,600 కోట్లు అనర్హులకు చెల్లింపు

అసెంబ్లీలో వెల్లడించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత ఉదయం):** రైతులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. గతంలో మాదిరిగా కాకుండా అర్హులైన రైతులందరికీ భరోసా కల్పిస్తామని ప్రకటించారు. రైతు భరోసా అమలు విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు వద్దన్నారు. రైతు భరోసా అంశంపై అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతో ప్రేమ ఉందన్నారు. భూమి చుట్టూనే రైతు జీవితం, వారి కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్నారు. భూమినే నమ్ముకుని.. భూమినే అమ్మగా భావించి జీవనాధారం సాగిస్తున్నారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పెట్టుబడి సాయం కింద రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతోనే రైతు భరోసా తెస్తున్నామన్నారు. గత ప్రభుత్వం.. బీఆర్ఎస్ పార్టీ హయాంలో... సాగులో లేని భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రాళ్లు, రప్పలు, జాతీయ రహదారుల కింద పోయిన భూములు.. పరిశ్రమల్లోని భూములు ఇలాంటి వాటన్నింటికీ రైతు బంధు కింద.. అనర్హులకు కూడా డబ్బులు ఇచ్చారన్నారు. కేసీఆర్ హయాంలో 72 వేల కోట్లు రైతు బంధు కింద చెల్లిస్తే.. అందులో 22 వేల 606 కోట్ల

..మిగతా 2లో



# రైతుబంధుపై వాడీవేడీ చర్చ

కేటీఆర్ తీరుపై విరుచుకుపడ్డ అధికార ఎమ్మెల్యేలు

పాలమూరును ఎండబెట్టిన ఘనులని జూపల్లి విమర్శలు

అభివృద్ధి నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్



**హైదరాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత ఉదయం):** పాలమూరు ప్రాజెక్టులపై గత బిఆర్ఎస్ అబద్దాలుచెబుతోందని, ఒక్కరాకు నీరందించినట్లు నిరూపించినా రాజకీయ సన్యాసం తీసుకుంటానని మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు. అబద్దాలు చెప్పడంలో బిఆర్ఎస్ నేతలు ఆరితేరారరని మండిపడ్డారు. నిజాలు చెప్పడానికి ధైర్యం కావాలన్నారు. పాలమూరును ఎండబెట్టి ఇవ్వాళ్ల నీతులు చెబుతున్నారని అన్నారు. దమ్ముంటే నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని అన్నారు. రైతులను మోసం చేసి వారి గురించి మాట్లాడుతున్నారని అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కూడా కెటిఆర్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని చెప్పిన కెసిఆర్ ఇప్పుడు వారి గురించి కెటిఆర్ కన్నీరు ఒలకబోస్తున్నారుని పెద్దపల్లి ఎమ్మెల్యే మండిపడ్డారు.కౌలురైతుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. మరో ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ కాళేశ్వరం పేరుతో కరీంనగర్‌కు చుక్కనీరు రాలేదన్నారు. కాళేశ్వరం పేరుతో అడ్డంగా దోచుకున్నారని, ఉమ్మడి కరీంనగర్

..మిగతా 2లో



# 24 గంటలు ఉచిత కరెంట్ ఇస్తే రాజీనామా చేస్తా: మాజీ మంత్రి కేటీఆర్

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కేటీఆర్‌ల మధ్య మాటల యుద్ధం

**హైదరాబాద్, డిసెంబర్ 21 (ప్రభాత ఉదయం):** శాసనసభలో రైతుభరోసాపై స్వల్ప కాలిక చర్చ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. 24 గంటల విద్యుత్‌పై ఇద్దరి మధ్య తీవ్ర చర్చ జరిగింది. సభ వాయిదా వేసి అందరం నల్గొండ పోదాం.. ఈ రోజు ఒక్క లాగ్ బుక్కులో అయినా.. 24 గంటల కరెంట్ ఇస్తున్నట్లు చూపెడితే.. బీఆర్ఎస్ శాసనసభా పక్షం మొత్తం రాజీనామా చేస్తామని మంత్రి కోమటిరెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. గతంలో 24 గంటల విద్యుత్ ఇవ్వలేదని మంత్రి కోమటిరెడ్డి సభను తప్పుదోవ పట్టించడం సరికాదు. బీఆర్ఎస్ పాలనలో సగటున 19.2 గంటల విద్యుత్ ఇచ్చినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కనే చెప్పారు. ఈ విషయాన్ని ఆయనను అడగాలని కాంగ్రెస్ సభ్యులకు సూచిస్తున్నాను. సభ వాయిదా వేసి నల్లగొండ జిల్లాకు వెళ్లి విద్యుత్ పరిస్థితులు పరిశీలిద్దాం. మంత్రి కోమటిరెడ్డి కోరినట్లు ఎలక్ట్రిసిటీ, మిషన్ భగీరథపై చర్చ పెట్టండి.. చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. నల్లగొండ జిల్లా అభివృద్ధిపై కూడా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. మరో పది రోజులు సమావేశాలు పొడిగించాలని కోరుతున్నాను. గతంలో జరిగిన తప్పులు ఎత్తిచూపితే మీకు ఇబ్బందిగా ఉంది. గతంలో చేపట్టిన ప్రాజెక్టులకు మాత్రం డబ్బా కొట్టడం సబబా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

# కువైట్ ఓ మినీ ఇండియా

ప్రవాస భారతీయుల సమావేశంలో ప్రధాని మోడీ



**కువైట్, డిసెంబర్ 21 (ప్రభాత ఉదయం):** పశ్చిమాసియా దేశమైన కువైట్ లో ఇంత మంది భారతీయులను చూడటం చాలా ఆనందంగా ఉందని, ఇదో 'మినీ ఇండియా' లా కనిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. రెండు రోజుల కువైట్ పర్యటనకు వెళ్లిన ప్రధాని.. అక్కడి ప్రవాస భారతీయులతో నిర్వహించిన 'హలా మోదీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ అందరికీ భారత్ నుంచి ఇక్కడికి రావడానికి 4 గంటల సమయం పడితే.. ఓ భారత ప్రధాని ఇక్కడికి రావడానికి 4 దశాబ్దాల సమయం పట్టిందన్నారు. ప్రతి ఏటా వందలాది మంది భారతీయులు ఇక్కడికి వస్తున్నారని, అలా కువైట్ సమాజానికి భారతీయతను పరిచయం చేశారని మోదీ అన్నారు. భారతదేశ ప్రతిభ, సాంకేతికత, సంప్రదాయాలను మేళవించి కువైట్ నేలను భారతీయ నైపుణ్య రంగులతో నింపారని ప్రశంసించారు. ఈ దేశ వైద్యరంగానికి భారతీయ వైద్యులు, పారామెడికోలే ప్రధాన బలమన్నారు. 'కువైట్ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో భారతీయ ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా మారింది. ఈ దేశ నేతలతో ఎప్పుడు మాట్లాడినా భారతీయుల గురించి ప్రశంసిస్తూనే ఉంటారు. రెమిటెన్స్‌లను (విదేశీ కరెన్సీ) స్వీకరించడంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. మీరంతా కష్టపడి పని చేయడం వల్లే ఈ ఘనత సాధ్యమైంది. భారత్, కువైట్ దేశాలు అరేబియా సముద్రానికి ఇరువైపులా ఉన్నాయి. ఈ రెండు దేశాలను కేవలం దౌత్యసంబంధాలే కలపడం లేదు. హృదయ సంబంధాలు కూడా దగ్గర చేస్తున్నాయి. ఇప్పుడే కాదు.. గతంలోనూ రెండు దేశాల మధ్య సంబంధాలు బాగుండేవి. కువైట్‌కు అవసరమైన మానవ వనరులు,

# వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలు ముగింపు



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య



మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి



అగ్రికల్చరల్ వర్క్ విమెన్ గా పని చేసిన బి.గోపమ్మ ను న్మానిస్తున్న వైస్ ఛాన్సలర్,తదితరులు

బుద్వేల్,డిసెంబరు21(ప్రభాత ఉదయం): వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలు శనివారం ముగిసాయి. రెండవ రోజు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. దీనిలో విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థులు అయి ఉండి ఐ ఏ ఎస్, ఐ పి ఎస్, బ్యాంకర్లు, పారిశ్రామికవేత్తలు, ప్రజా ప్రతినిధులుగా బాధ్యతలు నిర్వహించిన, ప్రస్తుతం నిర్వహిస్తున్న అనేకమంది తమ అనుభవాలని పంచుకున్నారు. విశ్వవిద్యాలయం భవిష్యత్ ప్రణాళికలపై తమ సలహాలు, సూచనలు ఇచ్చారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయం అత్యున్నత స్థాయికి ఎదగాలని పూర్వ విద్యార్థి, ప్రస్తుత తెలంగాణ ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. తృణధాన్యాలు, పౌష్టికాహార భద్రత కలిగించే ఆహార ఉత్పత్తుల పై ప్రధాన దృష్టి సారించాలన్నారు. నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కాలానుగుణంగా సిలబస్ లో మార్పులు తేవాలన్నారు. పశుసంవర్ధకం వంటి అనుబంధ రంగాల్లో అభివృద్ధి ఇంకా జరగాలని రాజయ్య సూచించారు.

**తన ఉన్నతికి వ్యవసాయ విశ్వవిద్యాలయమే కారణం: డాక్టర్ జి చిన్నా రెడ్డి**

తాను ఈనాడు ఈ స్థాయిలో ఉండడానికి ఈ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి కావడంవల్లనే అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు వ్యవసాయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి తాను నిరంతరం సాయం అందిస్తానన్నారు. ఇక్రిశాట్ , క్రిడా, ఐ ఐ ఎం ఆర్ వంటి సంస్థలతో సమన్వయంతో పని చేస్తూ విశ్వవిద్యాలయం ముందుకెళ్లాలని సూచించారు. విశ్వవిద్యాలయంలో సిబ్బంది భర్తీకి చర్యలు తీసుకోవాలని చిన్నారెడ్డి ఉపకులపతిని కోరారు. అదే విధంగా నూనె గింజలు, తృణధాన్యాలు, పప్పు ధాన్యాల ఉత్పత్తి, ఉత్పాదకతలు అధికం చేయడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని స్టార్ అప్ లని ప్రోత్సహించాలని, విద్యార్థుల్లో ఎంటర్ ప్రెన్యూర్ లక్షణాలు పెంపొందించడానికి చర్యలు



విశ్రాంత అసిస్టెంట్ కంట్రోలర్ కె భాను మూర్తిని సన్మానిస్తున్న అధికారులు

తీసుకోవాలన్నారు. రైతులతో శాస్త్రవేత్తలు నిరంతరం అందుబాటులో ఉంటే మంచి ఫలితాలు వస్తాయని ఆదిశగా చర్యలు తీసుకోవాలని జి. చిన్నారెడ్డి సూచించారు.

**అంతర్జాతీయ స్థాయి ర్యాంకుల సాధనకు కృషి చేయాలి : ఐసిఏఆర్ డీడీజీ ఆర్ సి అగర్వాల్ :**

వ్యవసాయ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ ర్యాంకుల సాధనకు కృషి చేయాలని, అందుకు ఐ సి ఏ ఆర్ నుంచి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అధునాతన టెక్నాలజీలని ఉపయోగించుకోవాలని అగ్రిటెక్ యూనివర్సిటీగా రూపాంతరం చెందాలన్నారు. భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో వ్యవసాయ పట్టభద్రుల అవసరం ఉందని అందుకు విశ్వవిద్యాలయాలు సిద్ధం కావాలని, ఫ్యాకల్టీ నిరంతర శిక్షణ పొందాలని, పాఠశాల విద్యార్థి స్థాయి నుంచి వ్యవసాయ విద్య నేర్పడానికి చర్యలు తీసుకోవాలని ఆర్ సీ అగర్వాల్ సూచించారు.


**సహకరించిన వారందరికీ ధన్యవాదాలు: వీసీ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య :**

వజ్రోత్సవ ఉత్సవాలు విజయవంతం అయినందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి అల్దాస్ జానయ్య అందరికీ ధన్యవాదాలు తెలిపారు. 60 ఏళ్ల అపూర్వ చరిత్రను స్మరించుకుంటూ భవిష్యత్తును నిర్మించుకోవడానికి ఈ ఉత్సవాలని నిర్వహించామన్నారు. విశ్వవిద్యాలయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ఏర్పాటుకు సీఎస్ ఆర్ నిధుల కింద రూ. 15 కోట్లు అందించేందుకు ఎస్ బీ ఐ చైర్మన్, ఈ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి శ్రీనివాసులు శెట్టి శనివారం ఆమోదం తెలిపారని జానయ్య ప్రకటించారు. అదేవిధంగా కళాశాల పూర్వ విద్యార్థి శాస్త్రవేత్త డాక్టర్ టీవీకే సింగ్ కుటుంబం బంగారు పతకం ప్రకటించిందని జానయ్య తెలిపారు.

**విశ్వవిద్యాలయం ప్రగతికి కృషి :**

విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థులైన పలువురు ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు, మాజీ జడ్జి, పారిశ్రామికవేత్తలు విశ్వవిద్యాలయంతో తమ అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. వ్యవసాయ విద్య పాఠ్యాంశాలలో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా మార్పులు జరగాలని, పరిశోధనలు విస్తృతం చేయాలని ఆధునిక టెక్నాలజీలైన మిషన్ లెర్నింగ్, కృత్రిమ మేధా, రోబోటిక్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగంలో విస్తృతం చేయాలని వారు సూచించారు. తమ అనుభవాలను పంచుకున్న ప్రముఖులు మర్రి శశిధర్ రెడ్డి, వి. నాగిరెడ్డి మాజీ ఐఏఎస్, డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, జస్టిస్ వామన్ రావు డాక్టర్, బి. రాజేందర్ ఐఏఎస్, రాజేశ్వరరావు ,(కరీంనగర్ డైరీ), హరీష్ రఘు, రాజశేఖర్ రెడ్డి శీలం (24 మంత్ర), మక్బుద్ హుస్సేన్, తారా సత్యవతి, వై. నాగిరెడ్డి ఐపీఎస్, డాక్టర్ టీ వీ కే సింగ్, టి. రవీంద్రనాథ్, నార్ల రవి శర్మ, డాక్టర్ చింతల గోవిందరాజులు (నాబార్డ్ మాజీ చైర్మన్), మదన్ మోహన్ రావు (ఎల్లారెడ్డి శాసనసభ్యులు), సిహెచ్ శ్రీనివాసరావు (నార్మ్ డైరెక్టర్), డాక్టర్ రాజేష్ కుమార్ (ఎస్బిఐ సిజిఎం), డాక్టర్ వి. ప్రవీణ్ రావు (మాజీ విసి) తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రారంభంలో పనిచేసిన పలువురు సీనియర్ ఉద్యోగులను ఈ సందర్భంగా సత్కరించారు.

## విద్యార్థులే వైస్ ఛాన్సలర్లుగా...



వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చదువుకుని అదే విశ్వద్యాలయంకు వైస్ ఛాన్సలర్ గా పనిచేసిన డాక్టర్ ఎస్ రఘువరన్ రెడ్డి



విద్యార్థి నుంచి వైస్ ఛాన్సలర్ గా డాక్టర్ ఆల్దాస్ జానయ్య



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండే ప్రాంతాలు

రాజేంద్రనగర్, డిసెంబర్ 21(ప్రభాత ఉదయం) గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో ఆదివారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. ఆదివారం ఉదయం10 నుండి 2 వరకు త్రిశాల విద్యుత్ ఫీడర్, గగన్ పహాడ్, జై భవాని, గోల్డ్ డ్రాప్, ఆర్ఇసి, శాతం రాయి గ్రామం, పారిశ్రామికవాడ, మీనా కెమికల్, మీనాక్షి, పిలికాన్ రబ్బరు, మెట్రోమాల్ విద్యుత్ ఫీడర్ ప్రాంతాలు లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.



## ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

**సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జిఎం కురుమయ్య**

**ఏఎన్ఎం 48 గంటల ధర్నాలో పాల్గొన్న సిఐటియు నాయకులు**

రాజేంద్రనగర్, డిసెంబర్ 21(ప్రభాత ఉదయం) ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జిఎం కురుమయ్య డిమాండ్ చేశారు. శనివారం శివరాంపల్లి 294 పిల్లర్ దగ్గర రాస్తారోకో నిర్వహించి ధర్నా చేపట్టారు . ఏఎన్ఎం ల 48 గంటల ధర్నాకు పూర్తి సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జిఎం కురుమయ్య మద్దతు తెలిపారు. సిఐటియు రాజేంద్రనగర్ మండల కమిటీ కార్యదర్శి కురుమయ్య, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్ర కుమార్ లు మాట్లాడుతూ... గతంలో ఉన్న ఏఎన్ఎం సమస్యలు టిఆర్ఎస్ ప్రభుత్వం ఏఎన్ఎంల సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేశారన్నారు. అనేక సార్లు ధర్నాలు, పోరాటాలు చేస్తున్న సందర్భంలో అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు తెలియజేసి మా ప్రభుత్వం వస్తే మేము తప్పకుండా ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి అనేక ధర్నాలలో మాట్లాడడం జరిగిందని గుర్తు చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మ్యానిఫెస్టోలో ఏఎన్ఎం ఇలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని , కానీ ఇప్పుడు రాత పరీక్ష రాయాలని మళ్ళీ మాట మార్చడం జరుగుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకొని ఎలాంటి రాత పరీక్షలు లేకుండా రెగ్యులరేషన్ చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిఎంహెచ్ఓ ఆఫీస్ లో ముందు నిరసన 48 గంటలు చేస్తా ఉన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఈ 48 గంటల నిరసన అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి సమయం ఇవ్వడం జరుగుతోంది జేఏసీ ఆధ్వర్యంలో వెంటనే పరిష్కరించని ఎడల రాబోయే రోజుల్లో మళ్ళీ ఎలాంటి పోరాటాలు చేయాలని జేసి నిర్ణయం వరకు తెలియజేయడం జరుగుతుందని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం రాజేంద్రనగర్ మండల కార్యదర్శి డి వెంకటయ్య,కాటేదాన్ ఇండస్ట్రీ ఏరియా కోశాధికారి భాస్కర్, కాంటాక్ట్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



**రోడ్డు ఆక్రమణలు తొలగించిన రెవెన్యూ అధికారులు**

## ప్రభుత్వ భూమిలో రోడ్డు ఆక్రమణను తొలగించిన రెవెన్యూ అధికారులు

రాజేంద్రనగర్, డిసెంబర్ 21(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి లో గల ప్రభుత్వ భూమిలో రోడ్డు స్థలాన్ని ఆక్రమించిన కబ్జాదారుడు నుండి నిర్మాణాలను రెవెన్యూ అధికారులు తొలగించారు. శివరాంపల్లి వికర్ సెక్షన్ సర్వేనెంబర్ 23లో అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను రాజేంద్రనగర్ మండలం అధికారులు కూల్చివేశారు. శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీలో సాంబ ఆంజనేయులు రోడ్డును కబ్జా చేసి ప్రహరీ గోడను నిర్మించారని స్థానికులు రెవెన్యూ అధికారులకు శివరాంపల్లికి చెందిన మాదూరి ప్రభాకర్ రెడ్డి, నాగని సురేష్, పోయిలా జీవన్ దాస్ లు జిల్లా కలెక్టర్ కు, హైడ్రా కమిషనర్ కు, రాజేంద్రనగర్ ఆర్డీవో కు, రాజేంద్రనగర్ తహసిల్దార్ కు పలుమార్లు ఫిర్యాదు చేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు పరిశీలించి రోడ్డు పై నిర్మించిన నిర్మాణాలను తొలగించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు రెవెన్యూ ఉన్నతాధి అధికారుల సూచన మేరకు ఈ నెల 17 న రాజేంద్రనగర్ మండలం ఆర్ఐ సునీత రెడ్డి, సర్వేయర్ శ్రీనివాస్ లు స్థలాన్ని సర్వే చేశారు. రోడ్డు స్థలం ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మించారని గుర్తించిన అధికారులు శనివారం రాజేంద్రనగర్ ఆర్ ఐ సునీత రెడ్డి ఆధ్వర్యంలో ప్రహరీ గోడలు కూల్చివేశారు. దాదాపు 200 గజాల ప్రభుత్వ స్థలం కబ్జా నుంచి అధికారులు కాపాడారు. రోడ్డుని కబ్జా నుంచి కాపాడిన ప్రభాకర్ రెడ్డి, సురేష్, జీవన్ దాసులను స్థానికులు అభినందించారు.

# రైతులకి వ్యవసాయ శాస్త్రవేత్తలు, విద్యార్థులకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది

**రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి**



మాట్లాడుతున్న విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి



పత్తి వ్యర్థాలతో ప్లేట్ల తయారీ ప్రాజెక్టు గురించి వివరిస్తున్న అదిలాబాద్ జిల్లా వ్యవసాయ కళాశాల విద్యార్తినీలు

బుద్వేల్,డిసెంబరు21(ప్రభాత ఉదయం): రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, విద్యార్థులకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అభిప్రాయపడ్డారు. అందరికీ అన్నం పెట్టేది రైతులు, వ్యవసాయ రంగమేనని అటువంటి విద్యని, వృత్తిని ఎన్నుకున్న వారిని అందరూ అభినందించాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవ ఉత్సవంలో భాగంగా రెండో రోజైన శనివారం ఉదయం “విద్యార్థులు.. విద్యావేత్తలు.. పరిశ్రమల ప్రతినిధులు మధ్య చర్చా గోష్టి” కార్యక్రమం రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగింది. దీనికి ఆకునూరి మురళి ముఖ్యఅతిథిగా హాజరయ్యి ప్రసంగించారు. ప్రతి వ్యవసాయ విద్యార్థి వృత్తిలో భాగంగా మూడు అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రైతాంగంలో ధనిక, మధ్యతరహా, సన్న, చిన్న కారు రైతులు ఉంటారని వారందరికీ సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రైతాంగంలో అధిక శాతం మంది పేదరికంలోనే ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అదే సమయంలో వ్యవసాయంలో ఏ ఆవిష్కరణ ప్రవేశపెట్టినా దానివల్ల ఉత్పత్తి, ఉత్పాదకతల పెరుగుదల ఉండాలని, అది సుస్థిరతకి అవకాశం కల్పించాలన్నారు. ఇతర దేశాల వ్యవసాయానికి మన దేశ వ్యవసాయానికి చాలా అంతరాలు ఉన్నాయని మన పరిస్థితులకు తగ్గట్లుగా విధానాలు ఉండాలని ఆకునూరి మురళి సూచించారు. ఈ చర్చా గోష్టిలో గెస్ట్ ఆఫ్ హానర్‌గా కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ డి. రాజిరెడ్డి ప్రసంగించారు. వాతావరణ మార్పుల్ని, వర్షాపాత అంతరాలని తట్టుకొని వ్యవసాయం చేయడం అనేది ప్రదానాంశమని ఆయనన్నారు. తెలంగాణలో వరి, పత్తి సాగు అధికంగా ఉందన్నారు. ఉద్యాన పంటలు, కూరగాయలు, పౌల్ట్రీ, పశుసంవర్ధనం లవైపు వైవిధ్యీకరణ జరగాలని అందుకు సంబంధించిన ప్రణాళికపై తమ విశ్వవిద్యాలయం కృషి చేస్తుందన్నారు. అదే విధంగా వ్యవసాయ యాంత్రీకరణ, మార్కెటింగ్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గత కొన్నాళ్లుగా ఎరువులు, పురుగు మందుల వినియోగం అధికమవడం దురదృష్టకరమని దీన్ని కట్టడి చేయాల్సిన అవసరముందని ఆయనన్నారు. వ్యవసాయ విద్యార్థుల నుంచి కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు వచ్చేలా శాస్త్రవేత్తలు అధ్యాపకులు ప్రోత్సహించాలని రాజిరెడ్డి సూచించారు.

ఈ సదస్సులో “మారుతున్న వాతావరణానికి అనుగుణంగా వ్యవసాయ ఆహార వ్యవస్థల పరిణామం” అన్న అంశంపై ఆసియా డెవలప్ మెంట్ బ్యాంక్ ప్రిన్సిపుల్ క్లైమేట్ చేంజ్ స్పెషలిస్ట్ అంచా శ్రీనివాసన్ కీలకోపన్యాసం చేశారు. రానున్న రోజుల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయం అత్యుత్తమ ర్యాంక్‌ని సాధించాలని ఆయన అభిలషించారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తట్టుకొనేందుకు స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రణాళికలు అమలు చేయాలన్నారు. కొత్త సవాళ్ళని ఎదుర్కొనేందుకు అవసరం అయిన వ్యూహాల్ని రూపొందించడంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం వంటి సంస్థలది కీలకపాత్ర అన్నారు. సాగు పద్ధతుల్లో భూమి ఆరోగ్యం, పర్యావరణం, మానవ ఆరోగ్యం వంటి అనేక కోణాల్ని చూడాలన్నారు. వాతావరణ మార్పుల ప్రభావం భారతదేశంపై కూడా అధికంగా ఉండబోతుందన్నారు. వ్యవసాయంలో శ్రమ తగ్గింపు పద్ధతులు, డిజిటల్, డ్రోన్, అధునాతన టెక్నాలజీలు, యాంత్రికరణలకి పెద్దపీట వేయాలని ఆయన సూచించారు. అప్పుడే యువతని వ్యవసాయం వైపు పెద్ద ఎత్తున ఆకర్షించ గలుగుతామని తద్వారా ఆహార భద్రతను సాధించగలమని అంచా శ్రీనివాసన్ అభిప్రాయపడ్డారు. ఈ వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థి అయిన అమెరికా కాన్సాస్ యూనివర్సిటీ డైరెక్టర్ పీవీ వరప్రసాద్ “ఆహార, పౌష్టికాహార, వాతావరణ, భూసార భద్రతలని సాధించడానికి నవ కల్పనలు” అన్న అంశంపై వజ్రోత్సవ ఉత్సవ ప్రసంగం చేశారు. కొన్నాళ్లుగా ఈ రెండు విశ్వవిద్యాలయాలు అనేక అంశాల్లో కలిసి పని చేస్తున్నాయన్నారు. వాతావరణాన్ని పరిరక్షిస్తూ ఆహార, పౌష్టికాహార భద్రతలు సాధించడం ప్రధాన అంశమని ఆయనన్నారు. అదేవిధంగా అందరి ఆహార అవసరాలు తీర్చడానికి ఉత్పత్తి, ఉత్పాకదలు పెంచాలన్నారు. డిజిటల్ వ్యవసాయ పద్ధతుల్ని ప్రోత్సహించాలన్నారు. తృణధాన్యాలు సాగు అధికం చేయాలన్నారు. పరిశోధనలు, పరిజ్ఞానాన్ని రైతులకి విస్తృతంగా అందుబాటులోకి తీసుకెళ్లాలని వరప్రసాద్ సూచించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్, అశ్వరావుపేట, రాజేంద్రనగర్‌లో బీఎస్సీ చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఆరు నవ కల్పనల ప్రజెంటేషన్ ఇచ్చి అందరి మన్ననలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి అగ్ని హబ్ సీఈవో విజయ్ అనుసంధాన కర్తగా వ్యవహరించారు. ఈ సదస్సుకి చైర్పర్సన్‌గా విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి డాక్టర్ ఎస్. రఘువర్ధన్ రెడ్డి వ్యవహరించారు. నవకల్పనలు, స్టార్ట్ అప్‌ల వైపు విద్యార్థులని ప్రోత్సహించాలని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక పరిస్థితులకు తగ్గట్లుగా సరసమైన ధరలలో సామాన్య రైతులు ఉపయోగించేలా టెక్నాలజీలు ఉండాలని ఆయన అన్నారు. విశ్వవిద్యాలయం, పరిశ్రమల మధ్య అనుసంధానం నిరంతరము ఉండాలని రఘువర్ధన్ రెడ్డి సూచించారు.



## ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం

గద్వాల జిల్లా ప్రతినిధి , డిసెంబర్ 21(ప్రభాత ఉదయం)ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గద్వాలలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మీనాక్షి ఆధ్వర్యంలో ధ్యాన దినోత్సవమును నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ధ్యానం యొక్క గొప్పతన్ని తెలియజేస్తూ జ్ఞానం “భారతీయ సాంస్కృతిక, ఆధ్యాత్మిక జీవన- వారసత్వమని, భారతదేశంలో మన ఋషులు వేదకాలం నుండి మనుషులలో అంతర్గత వికాసానికి, ఆత్మసాక్షాతావతనిక ్ణనం ఒక సాధనమని” సాధన ద్వారానే ధ్యానం విలువ తెలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందిచేత ధ్యానసాధనను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమములో వైస్ ప్రిన్సిపాల్ సిజి. లక్ష్మీప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జగన్ మోహన్, మరియు అధ్యాపక, అధ్యాపకేత బృందం, మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర మీది

**కేటీఆర్‌పై మంత్రి సీతక్క విమర్శలు**

హైదరాబాద్, డిసెంబర్ 21(ప్రభాత ఉదయం) రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మండిపడ్డారు. అసెంబ్లీలో రైతు బంధుపై చర్చ సందర్భంగా కౌలు రైతులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అ÷-దదె ఇంట్లో ఉంటున్న వ్యక్తి యజమాని అయితే కౌలు రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వాలి.. కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామని నాడు మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమ ప్రేమను చాటుకుంటున్నారని ఆమె అన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ రైతు బంధు ఇవ్వలేదని, పట్టా బంధు, పట్టా ఉన్నవారికే రైతుబంధు ఇచ్చారని, కౌలు రైతులకు, చిన్న, సన్నకారు రైతులకు పట్టా అందలేదని ఆమె అన్నారు. రుణమాఫీ గురించి మాట్లాడుతున్నారని, అయితే ఇది రుణమాఫీ కాదని, వడ్డీ మాఫీ మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు.



## శ్రీమల్దకల్ తిమ్మప్పను దర్శించుకున్న మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ నల్ల హన్మంతు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21(ప్రభాత ఉదయం) మల్దకల్ మండల కేంద్రంలో వెలిసిన శ్రీ స్వయంభూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని శనివారం గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ నల్ల హనుమంతు, కేటిదొడ్డి మండలాధ్యక్షుడు ఉరుకుందు, నాయకులు టీచర్ గోవింద్, వీరేష్ తదితరులు దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ప్రహ్లాద్ రావు వారిని శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సత్యాచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ కవితను కలిసిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హన్మంతు నాయుడు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21(ప్రభాత ఉదయం)స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కవితను జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు బాసు హన్మంతు నాయుడు ఆధ్వర్యంలో నాయకులు మోనేష్ మారోజు, తిరుమల్, శేఖర్ నాయుడు శనివారం హైదరాబాదులోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత పలు అంశాలపై వారికి దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ఎన్నికల హామీల అమలును కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ప్రారంభించలేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, వారి అసమర్థతను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రతీ ఒక్క కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. బీఅర్ఎస్ పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత న్యాయం కల్పిస్తామని, నాయకులు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. త్వరలో గద్వాల జిల్లాలో పర్యటిస్తున్నట్లు అందుకు తగు ఏర్పాట్లు చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



## భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్‌ని ఏక వచనంతో ఎవరు సంబోధించిన ఊరుకునే ప్రసక్తే లేదు

### ప్రపంచ ప్రజలందరూ గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్

### భారతదేశ ప్రజలకు అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలి

### తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్

కూకట్‌పల్లి,డిసెంబర్ 21 (ప్రభాత ఉదయం) భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని ఏక వచనంతో ఎవరు సంబోధించిన ఊరుకునే ప్రసక్తే లేదని తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ అన్నారు. పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ఉద్దేశించి అవమానపరిచే విధంగా బిజెపి నాయకుడు కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి పిలుపుమేరకు శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షాను కేంద్రం మంత్రివర్గం నుంచి తొలగించాలని అంబేద్కర్ గురించి చులకనగా మాట్లాడినందుకు దేశ ప్రజలందరికీ క్షమాపణలు చెప్పవలసిందిగా, పార్లమెంటు ముందు ముక్కు నేలకు రాయాల్సిందిగా డిమాండ్ చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా రాజకీయాలలో ఉండే అర్హత లేదని, ఈ దేశంలో అదాని, మోడీ, బీజేపీ మాత్రమే ఉండాలని బీజేపీ చూస్తుందని తెలిపారు. ప్రతీ పౌరుడి సమానత్వం కోసం రాహుల్ గాంధీ పోరాడుతున్నారని అన్నారు. కుల, మత, ధనిక అంతరాలను సూచించే మను ధర్మశాస్త్రం ను బీజేపీ అనుసరిస్తుందని, అంబెద్కర్ పేరు తలచడాన్ని అమిత్ షా తప్పుపట్టడం అంటే అంబెద్కర్ ను అవమానించడమే అని అన్నారు. అట్టడుగు వర్గాలకు దేవుడు అంబెద్కర్ అని, రాజ్యంగం ను తొలగించాలనే బీజేపీ కుట్ర బయటపడిందని తెలిపారు. అంబెద్కర్ ఔనత్యాన్ని చాటింది నెహ్రూ అని, గాంధీ కుటుంబం పార్టీ అంటున్న మోడీ..మూడు సార్లు సీఎం గా, మూడు సార్లు పీఎం గా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం అంబెద్కర్ పేరు లేకుండా చేసే కుట్ర చేస్తుందని అన్నారు. భవిష్యత్ లో ఒకే ఎన్నిక, ఒకే పార్టీ, ఒకే వ్యక్తి అనే కుట్ర కు బీజేపీ తెరలేపిందని అన్నారు.




## జనసేన పార్టీ కార్యకర్తలకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అండ

### ప్రమాదవశాత్తు మరణించిన జన సైనికుల కుటుంబాలకి భీమా చెక్కులను అందజేసిన తెలంగాణ రాష్ట్ర నాయకులు

కూకట్‌పల్లి,డిసెంబర్ 21 (ప్రభాత ఉదయం) జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు మరణించిన జన సైనికుల కుటుంబాలకు భీమ చెక్కులను అందజేయడం హర్షనీయమని కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. శనివారం మాదాపూర్ జనసేన పార్టీ కార్యాలయంలో ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ప్రమాదవసత్తు మరణించిన నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గముకు చెందిన జన సైనికుడు గంగాపురం వెంకటేష్ కుటుంబానికి, రంగారెడ్డి ఉప్పల్ నియోజకవర్గంకి చెందిన జన సైనికుడు మహతి శ్రీనివాస్ కుటుంబానికి, మహబూబ్నగర్ జిల్లా వనపర్తి నియోజకవర్గం కి చెందిన జన సైనికుడు కే. పవన్ కుమార్ కుటుంబానికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు కుటుంబానికి 5 లక్షల చొప్పున తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధా రాం రాజలింగం, కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళా విభాగం చైర్మన్ మండపాక కావ్య, జనరల్ సెక్రెటరీ పొన్నూరు శిరీష, వైస్ ప్రెసిడెంట్ నిహారిక నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ లిఖిత, వైరా ఇంచార్జ్ ఎమ్మెల్యే కంటెసెంట్ సంపత్ నాయక్, మునుగోడు ఇంచార్జ్ రవీందర్ రెడ్డి, హుజూర్నగర్ ఇంచార్జ్ నాగేశ్వరరావు శివారెడ్డి, కిరణ్, కొల్లా శంకర్, ముకుంద, గ్రేటర్‌లోని నాయకులు జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటగా ఏంజియోగ్రఫీ స్టెంటింగ్ చికిత్సలో అత్యాధునిక ముందడుగు

### శ్రీశ్రీ హెూలిస్టిక్ మల్టీస్పెషాలటీ హాస్పటల్

హైదరాబాద్(కొండాపూర్) 21 డిసెంబర్, (ప్రభాత ఉదయం) వైద్య రంగంలో గణనీయమైన పురోగతిలో భాగంగా కొండాపూర్‌లోని శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్స్ మల్టీ-మోడాలిటీ గైడెన్స్ సిస్టమ్‌లో రీజియన్‌లోని మొట్టమొదటి AI-ఎనేబుల్డ్‌ను ప్రారంభించడం ద్వారా సరికొత్త బెంచ్‌మార్క్‌ను స్థాపించింది. ఇది తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ లో హృదయ సంబంధిత వైద్య సేవల అందించే విధానంలో ఒక మార్పును తీసుకొచ్చింది. ఈ అధునాతన సాంకేతికత యొక్క లక్ష్యం యాంజియోప్లాస్టి సర్జరీలను మరింత ఖచ్చితమైనదిగా, సురక్షితమైనదిగా , ప్రభావవంతమైనదిగా చేయడం ద్వారా రోగులకు మెరుగైన ఫలితాలను అందించడం. ఈ కార్యక్రమం కొండాపూర్ లోని మసీదు బండా సర్కిల్, శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్స్ 5వ అంతస్తు ఆడిటోరియంలో ఉదయం 11:00 గంటలకు ప్రారంభమై అనంతరం నెట్‌వర్కింగ్ లాంచ్ జరిగింది.

#### కార్డియాక్ ట్రీట్‌మెంట్‌లో AI పాత్ర

AI సాయంతో పనిచేసే IVUS (అవివిగోం) గైడెన్స్ సిస్టమ్ పర్క్యుటేనియస్ కరోనరీ ఇంటర్వెన్షన్ (PCI) లో ఒక విప్లవాత్మక మార్పును తీసుకొచ్చింది. ఇది కృత్రిమ మేధస్సు (AI) ను వినియోగించి కరోనరీ ధమనుల యొక్క నిజ-సమయ, హై-డెఫినిషన్ ఇమేజింగ్‌ను అందించడానికి దీని అసమానమైన రోగనిర్ధారణ సామర్థ్యాలతో, ఈ సాంకేతికత కార్డియాలజిస్టులకు మరింత మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం కల్పిస్తుంది, దీనివల్ల చికిత్సకు అనుకూలమైన విధానాన్ని అందించడం సాధ్యమవుతుంది.

#### AI-IVUS అవివిగోం సిస్టమ్ యొక్క ప్రధాన లక్షణాలు , ప్రయోజనాలు:

AI-సాయంతో ఆటోమేటెడ్ లెసియన్ అసెస్మెంట్ (ALA):




చికిత్స సమయంలో వైద్య నిపుణుల్ ఖచ్చితమైన మరియు తెలివైన నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం కల్పిస్తూ, ఖచ్చితమైన , సమర్థవంతమైన లెసియన్ విశ్లేషణను అందిస్తుంది.

ఖచ్చితమైన వాస్కులర్ కొలతలు: అత్యంత ఖచ్చితమైన వాస్కులర్ పరిమాణాన్ని నిర్ధారిస్తుంది, చికిత్స వ్యూహాలను ఆప్టిమైజ్ చేయడంలో మరియు విధానపరమైన ప్రణాళికను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

ఫాస్ట్ పుల్‌బ్యాక్: సర్దుబాటు చేయగల పుల్‌బ్యాక్ వేగంతో అధిక-నాణ్యత ఇమేజింగ్‌ను అందిస్తుంది, వర్క్‌ఫ్లో సామర్థ్యాన్ని మరియు విధానపరమైన స్పష్టతను పెంచుతుంది.

ఫిజియోమ్యాప్ ఎన్హాన్స్ %ణఖీ=% గైడెన్స్: ఖచ్చితమైన , ఆధారపడదగిన రోగనిర్ధారణ అందిస్తుంది, ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవడం ద్వారా మెరుగైన చికిత్స ఫలితాలకు దారితీస్తుంది.

టేబుల్‌సైడ్ కంట్రోల్: క్లినిషియన్లు స్టెరైల్ ఫీల్డ్ నుండి సిస్టమ్‌పై పూర్తి నియంత్రణను కలిగి ఉండటానికి అనుమతిస్తుంది, ఇది ప్రొసీజర్ దక్షత మరియు స్టెరిలిటీని మెరుగుపరుస్తుంది.

ఎన్హాన్స్ విజువలైజేషన్: ప్లాక్ మోర్ఫాలజీ మరియు వాస్కులర్ పరిస్థితులను ఖచ్చితంగా గుర్తించడానికి సులభతరం




చేసే అధిక-నిర్వచన ఇమేజింగ్‌ను కలిగి ఉంటుంది.

మల్టీ-మోడాలిటీ గైడెన్స్: ఉత్తమమైన చికిత్స ప్రణాళిక ప్రొసీజర్ల సజావుగా అమలుకు అనువైన ఇమేజింగ్ మోడాలిటీలతో %×ఖూ% ను సమగ్రపరుస్తుంది.

మెరుగైన ఫలితాలు: మెరుగైన క్లినికల్ నిర్ణయాలకు మద్దతు ఇస్తుంది, సమస్యలను తగ్గిస్తుంది, ప్రొసీజర్ విజయ రేటును పెంచుతుంది, అత్యుత్తమ రోగి సంరక్షణను అందిస్తుంది.

#### హృదయ సంబంధిత చికిత్సలో మెరుగింపు దిశగా ఒక అడుగు

శ్రీ శ్రీ హెూలిస్టిక్ ఆసుపత్రులలోని అత్యంత గౌరవనీయమైన హృదయ వ్యాధి నిపుణులు డాక్టర్ శ్రవణ్ , డాక్టర్ వికాస్ రెడ్డిలు ప్రారంభోత్సవ వేడుకలో ఈ విధంగా పేర్కొన్నారు, "%ూ×% సాయంతో పనిచేసే %×ఖూ% అవివిగోం సిస్టమ్‌ను ప్రవేశపెట్టడం తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లలో హృదయ సంబంధిత వైద్యంలో ఒక ముఖ్యమైన మైలురాయి. ఈ అధునాతన సాంకేతికత మరింత ఖచ్చితమైన రోగ నిర్ధారణలు , మన రోగులకు వ్యక్తిగతీకరించిన చికిత్సలను సాధ్యం చేయడం ద్వారా సంరక్షణ ప్రమాణాలను ఉన్నత స్థాయికి తీసుకెళుతుంది. ఇది ఇంటర్వెన్షనల్ కార్డియాలజీకి ఒక గేమ్-ఛేంజర్."

## బోనస్ నగదును రైతుల ఖాతాలలో జమ చేయాలి




గద్వాల జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 21(ప్రభాత ఉదయం) ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన బోనస్ నగదును రైతుల ఖాతాలలో వెంటనే జమ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఉప్పేర్ నరసింహ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన నగదును రైతుల ఖాతాల లో జమ చేయకపోవడం వల్ల రైతులు ప్రభుత్వ అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం ప్రకటించినట్లుగా క్వింటాల్ కు రూ500 బోనస్ ను వెంటనే రైతుల ఖాతాల లో జమ చేయాలని డిమాండ్ చేశారు, మిలర్ల కు కేటాయించిన ధాన్యాన్ని వెంటనే మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి అందజేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అధికార పార్టీ నాయకుల మధ్య ఉన్న వర్గ బేధాల వల్ల కృత్రిమ ఇసుక కొరతను సృష్టిస్తున్నారని, దీనివల్ల నిర్మాణారంగ కార్మికులకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులు రెగ్యులర్ కోసం చేస్తున్న నిరవధిక సమ్మె కు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉద్యోగులతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో కోర్టు సముదాయాల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం జోక్యం చేసుకొని తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయచూస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారుల ఎంపిక పారదర్శకంగా జరిపి పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రభుత్వం అందించే వివిధ రకాల సంక్షేమ పథకాలు మధ్య దళారుల పాలవుతున్నాయని,ఇటీవల సదరం పింఛన్ల పై వివిధ పత్రిక లలో వస్తున్న కథనాలే అందుకు ఉదాహరణ అని అన్నారు. అర్హులైన వృద్ధులు వికలాంగులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే అనర్హులు మాత్రం రాచ మార్గంలో పింఛన్లను పొందుతున్నారని విమర్శించారు. జిల్లాలో కొన్ని విభాగాల్లో కార్మిక వర్గం కష్టపడి పని చేస్తున్నప్పటికి వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్కావెంజర్ లకు 3 నెలల నుండి వేతనాలు లేక అవస్థలు పడుతున్నారని,తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు కలెక్టర్ సమన్వయం చేసుకొని వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పని చేస్తున్న స్వీపర్ కార్మికులకు, వారి నియామకం సందర్భంగా ఒక్కొకరికి రూ.12,000 వేతనం ఇస్తామని చెప్పి, వారి వేతనాలతో కోత విదిస్తున్నారని,మొత్తం ఎంత మంది కార్మికులు పని చేస్తున్నారు, వారికి ఎంత చెల్లిస్తున్నారు అనే అంశాల పై జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ చేసి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.రాజు, వివి నరసింహ, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## మసీద్‌లో 8 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన బాలానగర్ సీఐ నర్సింహా రాజు

కూకట్‌పల్లి,డిసెంబర్ 21 (ప్రభాత ఉదయం) బాలానగర్ సీఐ నర్సింహా రాజు నెత్రుత్వంలో ఇటీవల నిర్వహించిన ప్రార్థన మందిరాలలో సీసీటీవీల ప్రాముఖ్యత అవగాహనా కార్యక్రమంలో భాగంగా బాలానగర్ డివిజన్ పరధిలోని ఫిరోజ్గూడ లోని జామియా మసీద్ ఇ- అన్వర్ఉఇస్లాం వారు సమాజ భద్రతలో భాగంగా 8 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. శనివారం సీఐ నర్సింహా రాజు సెక్టార్ ఎస్ఐ సుభాష్ తోకలసి వాటిని ప్రారంభించారు మసీద్ పెద్దలను అభినందించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రార్థన మందిరాలలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి ప్రధాన కారణం భద్రతను పెంచడమేనని తెలిపారు. ప్రార్థన మందిరాలు తరచుగా పెద్ద సమూహాలను ఆకర్షిస్తాయన్నారు, ముఖ్యంగా మతపరమైన పండుగల సమయంలో, ఇవి అధిక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలు కావునా భద్రత కీలకమని సూచించారు. అంతేకాక సమాజ భద్రతలో భాగంగా ప్రతి మతానికి చెందిన ప్రార్థనా



మందిరాలలో సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇందుకొరకు కావలసిని సాంకేతిక సహకారం అందిస్తామన్నారు. నేర నియంత్రణలో సీసీటీవీలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ ఖదీర్, సుధాకర్ రెడ్డి, మసీద్ పెద్దలు ఏం.డి. బాషా, షార్ఫుద్దీన్, ఇలియాజ్, మాసూద్ అహ్మద్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## హామీలు, మేనిఫెస్టోలపై బిఆర్ఎస్ అబద్ధాలు

### కాళేశ్వరంతో ఒక్క ఎకరాకు కూడా నీరివ్వలేదు

### దళితుడిని సిఎం చేస్తానని దగా చేసిన కెసిఆర్

### అసెంబ్లీలో హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ కోమటిరెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 21(ప్రభాత ఉదయం) అసెంబ్లీలో కాళేశ్వరం నీళ్లపై జగడం మొదలైంది. మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి కోమటి రెడ్డి సవాల్ విసిరారు. నల్గొండ జిల్లాకు కాళేశ్వం నీరు చేరాయన్నా దానిపై సభలో గందగోళం ఏర్పడింది. దీంతో మంత్రి కోమటి రెడ్డి సభలో మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో కాళేశ్వరం నీళ్లు ఒక్క ఎకరానికి ఇచ్చినట్లు నిరూపించినా తాను రాజీనామా చేస్తానని మంత్రి అన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఏం మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. చర్చకు రావాలని హరీష్ రావు, కేటీఆర్ లకు సవాల్ విసిరిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండకు నీళ్లు ఎవరు ఇచ్చారో అడగాలని ప్రశ్నించారు. నల్గొండ జిల్లాలో ఎకరాకు కాళేశ్వరం నీళ్లు ఇచ్చారని నిరూపిస్తే రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వల్లే ఏఎంఆర్‌బీ వచ్చిందని గుర్తు చేశారు. తన బావ, మామ నల్గొండ ప్రజలను చంపేస్తారా? వాళ్ళని చంపేయండి అని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి మూసీని సరిచేస్తున్నారన్నారు. అందుకు కూడా తన బావ, మామ అడ్డుపడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో 24 గంటల కరెంటు ఇవ్వలేదన్నారు. 24గంటల కరెంట్ ఇవ్వలేదని లాగ్ బుక్స్ తెచ్చి చూపిస్తా అన్నారు. ఎక్సైజ్ టెండర్లు ఒక ఏడాది ముందు పెట్టారు.. రూ.2 వేల కోట్లు ముందుగా వసూలు చేశారన్నారు. కేటీఆర్ సభను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో కేవలం 14 గంటల కరెంటు మాత్రమే ఇచ్చారన్నారు. నేను సబ్ స్టేషన్ వెళ్లి చెక్ చేశానని తెలిపారు. నేను ఎమ్మెల్యే, ఎంపీగా గత పదేళ్లుగా పని చేశానని సభలో తెలిపారు. కేసీఆర్ పాలనలో 24 గంటల కరెంటు ఇవ్వలేదన్నారు. ఎక్సైజ్ టెండర్లు 2లక్షలు పెట్టి రూ.2వేల కోట్లు వసూళ్లు చేశారు? ఆ డబ్బులు ఎక్కడికి వెళ్ళాయో తెలీదన్నారు. తెలంగాణ వచ్చాక నష్టపోయిన జిల్లా నల్గొండ అని తెలిపారు. తెలంగాణ వస్తే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తా అన్నారు కేసీఆర్ మాట తప్పారని తెలిపారు. హామీల గురించి, మేనిఫెస్టోల గురించి బిఆర్ఎస్ మాట్లాడడంవిడ్డూరంగా ఉందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన..వందేళ్లు వెనక్కి తీసుకెళ్ళారని కీలక వ్యాఖ్యలు చేశారు. కూలిపోయే ప్రాజెక్టులు మాత్రమే కట్టారన్నారు. ఇంటింటికి నీళ్లు ఇయ్యకపోతే ఓట్లు అడుగా అన్నావ్ అన్నారు. సిరిసిల్లకు పోదాం ఏ ఇంటికి నీళ్లు వస్తున్నాయో తెలుస్తుందన్నారు. నల్గొండ జిల్లా సూర్యాపేటకు వెళ్దాం అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు కట్టింది ఎవరు? అని ప్రశ్నించారు. బావ,బామ్మర్దికి నల్గొండ జిల్లాపై కోపం ఎందుకని మండిపడ్డారు. మాకు విషం ఇచ్చి చంపండని మంత్రి తెలిపారు. ఉచిత విద్యుత్ అందించింది కాంగ్రెస్.. దాని పేటెంట్ హక్కు కాంగ్రెస్‌దే. భారాస పాలనలో నీళ్ళు, విద్యుత్.. ఏమీ ఇవ్వలేదు. వాళ్ల పాలనలో కూలిపోయే ప్రాజెక్టులు కట్టారు. మిషన్ భగీరథ ద్వారా కుళాయి నీళ్లు వచ్చాయని ప్రజలు చెబితే.. మరో సారి ఓట్లు అడగం. మిషన్ భగీరథలో రూ.50 వేలకోట్లు తినేశారు‘ అని కోమటిరెడ్డి ఆరోపించారు. అయితే మంత్రి ఆరోపణలను భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఖండించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.